

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 08 జనవరి 2026 పేజీలు : 04


# రాయలసీమకు కృష్ణ జలాలు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదే

- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, జనవరి 7 ప్రభాతవార్త**

రాయలసీమకు కృష్ణ జలాలు తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదేనని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. వైసిపి నాయకులు చంద్రబాబు రాయలసీమ ద్రోహి అని మాట్లాడటంపై ఎమ్మెల్యే కందికుంట తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. 1983లో ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ స్థాపించి అధికారంలోకి వచ్చిన వెంటనే స్వర్గీయ నందమూరి తారక రామారావు కరువుకు నిలయమైన రాయలసీమను ఆదుకోవడానికి తెలుగు గంగను ఏర్పాటు చేశారన్నారు. అలాగే హంద్రీనీవా, వెలుగోడు, అవుకు రిజర్వాయర్, ఎస్‌బిఆర్, బ్రహ్మసాగర్ ప్రాజెక్టులను నిర్మించిన ఘనత చంద్రబాబుదే అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమకు ఎక్కడ అన్యాయం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవాతో రాయలసీమ ప్రాంతం 3,850 క్యూసెక్కుల డిశ్చార్జ్‌ల కోసం 2019లో కృషి చేయడం జరిగిందని, ఆపై అధికారంలోకి వచ్చిన జగన్ తట్టెడు మట్టి వేయకుండా, దమ్మిడి పైసా ఖర్చు పెట్టకుండా హంద్రీనీవాను గాలికి వదిలేశారన్నారు. జగన్ హయాంలో హంద్రీనీవా కోసం 2,494 కోట్లు బడ్జెట్ ప్రవేశ పెడితే దానికి ఖర్చు చేసింది 534 కోట్లు అని ఇలాంటి వ్యక్తి బాబును విమర్శించడం సిగ్గు చేటన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాబు సారథ్యంలో 18 నెలల కాలంలో బడ్జెట్‌లో రూ.5,113 కోట్లకుపైగా కేటాయిస్తే ఖర్చు చేసింది, 5,344 కోట్లు అన్నారు. జగన్‌పాలనలో మోటార్లు కాలిపోతే విద్యుత్ బకాయిలు కట్టలేక తమపై పెట్టిపోయారన్నారు. అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయి 39 మంది కొట్టుకుపోయారని మృతి చెందారన్నారు. గాలేరు, నగరి ప్రాజెక్ట్ ప్రమాదంలో పడేశారన్నారు. తుంగభద్ర ప్రాజెక్ట్ గేటు కొట్టుకుపోతే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందుకు 54.04 కోట్లు ఖర్చు చేసి గేట్లు అమర్చారని, దీంతో 44టీఎంసీల నీరు వృథా కాకుండా స్టోరేజ్ చేశ్శారన్నారు. అనంతపురంజిల్లా ఎడారి ప్రాంతమని జై సల్మేర్ తర్వాత అత్యల్ప వర్షపాతం నమోదు అవుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉమ్మడి అనంతపురం జిల్లాపై ప్రత్యేక శ్రద్ద చూపి హంద్రీనీవా ప్రాజెక్టులను పూర్తి చేశారన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో 2004లో కాంగ్రెస్ పార్టీ పాలనలో కరువుతో కమ్యునిస్టులు గంజి కేంద్రాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. పశువులకు తాగడానికి నీరు లేక నీటి తొట్టెలు నిర్మించారని, నేడు హంద్రీనీవా సుజల స్రవంతితో జిల్లా ముఖ చిత్రం మారిందన్నారు. పండ్ల తోటలకు నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. 2014-19 మధ్య గొల్లపల్లి రిజర్వాయర్‌తోపాటు కదిరి నియోజకవర్గంలోని చెర్లోపల్లి రిజర్వాయర్ నిర్మించి నీటిని నింపడంతోపాటు అన్ని చెరువులకు కృష్ణ జలాలను అందించామన్నారు. కుప్పానికి చివరిగా ఉన్న ప్రాంతంతోపాటు మాజీ ముఖ్యమంత్రి జగన్ నియోజకవర్గం పులివెందులకి కూడా మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా నీరిచ్చిన ఘనత తమదే అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డితోపాటు ఆ పార్టీ నాయకులు కరువునేలకు కృష్ణ జలాలను తీసుకొచ్చిన విషయంపై చర్చకు సిద్దమా అంటూ సవాల్ విసిరారు. అపద్దాలు, అడ్డగోలుగా మాట్లాడటం వదిలి అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కరువు సీమలో గుక్కెడు నీరు లేక ఇటు సాగుకు, అటు తాగుకు ఇబ్బందులు పడుతున్న తరుణంలో కరువు నిలయానికి అపభగీరథుడుగా సాగు నీరు పుష్కలంగా అందించి రాయలసీమ ప్రాంత వాసుల గుండెల్లో చిరస్థాయిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలిచిపోయారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# రహదారి భద్రతతోనే సురక్షిత ప్రయాణం

-జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో ఎంపీ బీకే పార్థసారథి



పచ్చజెండా ఊపి రహదారి భద్రతా మసోత్సవాల ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంపి బి.కె.పార్థసారథి, కలెక్టర్, ఎస్‌పి దృశ్యం

**శ్రీసత్యసాయి జిల్లా, జనవరి 07, ప్రభాతవార్త ప్రతినిధి:**

రహదారి భద్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించడం ద్వారానే సురక్షిత ప్రయాణాలు చేయగలమి హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి తెలియజేశారు. "జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో" భాగంగా బుధవారం ఉదయం స్థానిక సత్యమ్మ గుడి వద్ద జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథి, జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. రహదారి భద్రత నియమాలను నిర్లక్ష్యం చేయడం వల్లే రహదారులపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, చట్టానికి విరుద్ధంగా ముగ్గురు, నలుగురు ప్రయాణించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల అనేక అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని, వాటిలో ప్రాణ నష్టం కూడా సంభవిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించడం ప్రాణ రక్షణకు డ్రైవర్‌తో పాటు వెనుక కూర్చునే ప్రయాణికుడు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకే జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని, అధికారులతో పాటు ప్రజలందరూ బాధ్యతగా నిబంధనలు పాటించాలని ఎంపీ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ఎస్పీ ఎస్.సతీష్ కుమార్‌లు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాను ప్రమాదాల రహిత జిల్లాగా రూపొందించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రహదారి భద్రత నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం స్థానిక సత్యమ్మ గుడి వద్ద నుంచి జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ర్యాలీని ఎంపీ బీకే పార్థసారథి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ సత్యమ్మ గుడి నుంచి శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం గణేష్ గేట్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో జిల్లా రవాణా అధికారి కరుణ సాగర్ నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశులు, సమాచార శాఖ ఏడి పురుషోత్తం, రవాణా శాఖ ఎంవీఐలు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన దేవమ్మ దేవి జాతర మహోత్సవం

- జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని, ఎంపీలు డీకే పార్థసారథి అంబికా లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు

- దేవినేని కుటుంబం ఇచ్చిన విందుకు భారీగా తరలివచ్చిన ప్రజలు, టీడీపీ నాయకులు - కనీవిని ఎరుగని రీతిలో జాతర విందు భోజనం







పెనుగొండ ఎంపీ బీకే పార్థసారథిని ఆహ్వానిస్తున్న దృశ్యం, రాకెట్ల గ్రామములో శ్రీ దేవమ్మ దేవత పూజలు అందుకుంటున్న దృశ్యం

**కళ్యాణదుర్గం జనవరి 7 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో దాదాపు 200 సంవత్సరాల అనంతరం జరుగుతున్న శ్రీశ్రీశ్రీ దేవమ్మ దేవి దేవర జాతర మహోత్సవానికి అమిలినేని, దేవినేని కుటుంబాలకు చెందిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, అల్లుళ్ళు దేవినేని ధర్మతేజ దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన శ్రీ దేవమ్మ దేవత జాతర అంగరంగ వైభవంగా నభూతో నభవిష్యత్తు చందంగా సాగింది. కళ్యాణదుర్గం నియోజకవర్గం నుండి కాకుండా జిల్లా నలుమూలల నుండి టిడిపి కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు నాయకత్వంలో మిత్రులు ముత్తినేని రాజగోపాల్ , దేవినేని వెంకటేష్ , మహీధర్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారిది, టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వరూప, మాజీ జిల్లా అధ్యక్షులు, కార్మిక శాఖ చైర్మన్ వెంకట శివుడు యాదవ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొహిద్దీన్, మాజీ జడ్పీ చైర్మన్ కుమారుడు ఉమర్ ముక్తియార్, కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున టీడీపీ, కూటమి నాయకులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, కూటమి నాయకులతో రాకెట్ల గ్రామం అంగరంగ వైభవంగా అలరించింది. జాతరకు మూలమైన శ్రీ దేవమ్మ దేవత అమ్మవారికి ప్రత్యేక అలంకరణలతో పూజలు నిర్వహించారు. జాతరకు విచ్చేసిన రాజకీయ ప్రముఖులు గ్రామ దేవత శ్రీ దేవమ్మ దేవత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం దేవినేని కుటుంబం, దేవినేని సోదరులు దేవినేని నవీన్, దేవినేని ధర్మతేజ, దేవినేని అవినాష్ దగ్గర ఉండి జాతరకు విచ్చేసిన ఆహ్వానితులను పేరుపేరున ఆప్యాయంగా పలకరించి స్వాగతించారు. అనంతరం ప్రత్యేక ఏర్పాట్ల మధ్య పెద్ద ఎత్తున విందు భోజనం ఏర్పాటు చేశారు. జాతరలో జన సందోహంతో రాకెట్ల గ్రామం సందడిగా మారింది. గ్రామ మొత్తం ఆహ్వానితులతో జనసందోహంతో అలరించింది. జాతర సాగిన విధానం అందరినీ అబ్బురపరిచింది. వేలాదిగా రాజకీయ ప్రముఖులతో పాటు కూటమి ప్రభుత్వ నేతలు నాయకులు కార్యకర్తలు తరలివచ్చిన ఎవరికి ఏ ఇబ్బంది కలగకుండా జాతరను అత్యంత వైభవంగా నిర్వహించి ప్రశంసలు అందుకోవడం విశేషం.



జాతరలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం

# అట్టహాసంగా తాడిపత్రి బలిజ సంఘం ప్రమాణ స్వీకారోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరైన జె.సి ప్రభాకర్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి



పాలకమండలి వారు ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, జనవరి 7 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టంలోని శ్రీకృష్ణదేవ రాయ కమ్యూనిటీహాల్‌లో బలిజ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం బుధవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బలిజ సంఘం అధ్యక్షులుగా మాసూలు ప్రసాద్, ఉపాధ్యక్షులుగా మాదాసు మల్లేసు, వెంకటప్రసాద్, చల్లా కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా చిక్యాల సుబ్రమణ్యం, జాయింట్ సెక్రటరీగా గంధంశెట్టి ప్రసాద్, యర్రంశెట్టి రామాంజనేయులు, శ్రీనివాసులు, కోశాధికారిగా కునిశెట్టి విశ్వనాథ్, కార్యవర్గసభ్యులుగా ఆకుల శ్రీకాంత్, గాయత్రి, హేమలత, సాయిసృజనతో పాటు మరికొంతమందితో ప్రమాణస్వీకారం చేయించారు. అలాగే శ్రీశివకామేశ్వరి సీతారాముల ఆలయ కమిటీ అధ్యక్షులుగా జయకృష్ణ, గౌరవాధ్యక్షులుగా సాదుబుగ్గ పృథ్వీపతిరావు, ఉపాధ్యక్షులుగా బోనాల రాజా, కటారు హరినాథ్, దాసరి జానీ, కార్యదర్శిగా గాజుల పుల్లయ్య, జాయింట్ సెక్రటరీగా అమ్మినేని రామకృష్ణ, పసుపులేటి నరసింహులు, కంచం గురుప్రసాద్, కోశాధికారిగా కునిశెట్టి విశ్వనాథ్‌ల చేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పదవి అలంకారం కాదని నీవు చేసే పని బాధ్యతే అలంకారమన్నారు. గత ఐదు సంవత్సరాల్లో కళ్యాణమండపాన్ని కొంతమంది నాశనం చేసి సొమ్ము దోచుకెళ్లారన్నారు. ప్రస్తుతం 48 లక్షల రూపాయలతో కళ్యాణమండపాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దారన్నారు. ఇంకా భోజనశాలను ఆధునీకరించాల్సి వుందని తనవంతుగా 5 లక్షల రూపాయలు ఇస్తానని ప్రకటించారు. కళ్యాణమండపం కోసం కష్టపడిన వారి పేర్లు గుర్తుండిపోయేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. వారు చేసిన కృషి వల్లే ప్రస్తుతం బలిజల ఆస్తి 40 కోట్ల రూపాయలు అయిందన్నారు. కళ్యాణమండపం స్వర్గంలా వుందని కొనియాడారు. చదువు ముఖ్యంకాదని క్రమశిక్షణే ముఖ్యమన్నారు. సంఘాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందన్నారు. గతంలో కళ్యాణమండపం నుండి వచ్చిన ఆదాయాన్ని దోచుకున్న వారి నుండి రికవరీ చేస్తామన్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి ఆదాయ వ్యయాలను బహిర్గతంచేయాలని ఆయన సూచించారు. పాలకవర్గాన్ని జె.సి ప్రభాకర్‌రెడ్డితో పాటు బలిజ కులస్తులు ఘనంగా సన్మానించారు. హాజరైన వారికి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రాయలసీమ మహా బలిజ సంఘం అధ్యక్షులు శంకరయ్య, విజయా బార్ బాబు, టిడిపి నాయకులు సూర్యముని, పెద్దఎత్తున బలిజ సామాజికవర్గం వారు పాల్గొన్నారు.



హాజరైన బలిజ కులబాంధవులు

# మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

- పట్టణ టిడిపి కన్వీనర్ శ్రీరాములు



సంక్రాంతి సంబరాల పనులను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

**పెనుకొండ జనవరి 7 (ప్రభాతవార్త )**

జనవరి14న రాష్ట్ర మంత్రి సవితమ్మ నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలకు ప్రజలందరూ ఆహ్వానితులేనని పెనుగొండ పట్టణ టిడిపి అధ్యక్షులు శ్రీరాములు పిలుపునిచ్చారు. బుధవారం పెనుకొండ జూనియర్ కళాశాల మైదానం నందు విస్తృతంగా జరుగుతున్న ఏర్పాట్లను పట్టణ టిడిపి అధ్యక్షులు శ్రీరాములు టిడిపి శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ కార్యక్రమాల వివరాలను తెలిపారు 13వ తేదీన క్రీడా పోటీలు (క్రికెట్, జావులిన్ షాట్‌పుట్ తదితరాలు, 14వ తేదీన ముగ్గుల పోటీలు, గంగిరెద్దులు హరిదాసు పాత్రలు, కోలాటం, కోడిపందాలు, ఎడ్లబండ్ల, పోటీలు, తాగుడు, లాగుట, గాలిపటాలు ఎగరవేయడం పొట్టేలు పందేలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సంక్రాంతి సంబరాల ఏర్పాట్లు ముఖ్యంగా మైదాన శుభ్రత (క్లీనింగ్) పనులు, నూతన స్టేజ్ నిర్మాణ పనులను పరిశీలించారు. 22 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మైదానాన్ని జెసిబి తో ముళ్ళ చెట్లను తొలగించి చదును చేసేపనులు క్రీడా, ముగ్గుల పోటీలు జరిగే మైదానంలో ట్రాక్టర్ ద్వారా డౌజింగ్ పనులపై మంత్రి సవితమ్మ ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అర్బన్ కన్వీనర్ శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, చంద్రకాంతమ్మ, కౌన్సిలర్ గీతహనుమంతు, నాయకులు బాబుల్ రెడ్డి, త్రివేంద్ర, రఘువీర్ చౌదరి, కురబ నంజుండ, రామలింగ, చెంద్రాయుడు, సలీం, షౌకత్, బీజేపీ నాయకులు రామకృష్ణ, హనుమంతు, జనసేన నాయకురాలు శ్రీదేవి, ప్రభంజన్ స్వామి, కృష్ణమూర్తి, కురువాండ్లపల్లి సోము, మల్లికార్జున, వళి, శ్రీహరి, ధోని లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, బి.ఎస్.రాము తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

**డి.హిరెహాళ్ జనవరి 7 ప్రభాతవార్త**

గ్రామ దేవత దేవమ్మ పూజల్లో పాల్గొని అమ్మవారికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అమ్మవారికి పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం డి.హిరెహాళ్ మండలం మురడి పంచాయతీ పరిధిలోని తమ్మేపల్లి గ్రామంలో జరిగిన గ్రామ దేవత దేవమ్మ అమ్మవారి ఊరుదేవర జాతరలో ఆయన రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి, తెదేపా శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా అమ్మవారి దేవాలయంలో పూజలు నిర్వహించి గ్రామంలో పర్యటించి అమ్మవారి ఉత్సవాలను తిలకించి ప్రశాంత వాతావరణంలో గ్రామ దేవత జాతర జరుపుకోవాలని ఎంపిటీసీ గంగాధర, గ్రామ పెద్దలకు, పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ రామాంజనేయులు, చౌక ధాన్యపు డిపో డీలర్లు వాల్మీకి చిన్నవీర, గోపాల్, తిప్పేస్వామి తదితరులు ఆయన వెంట ఉన్నారు.



గ్రామ దేవత దేవమ్మకు పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ

# రాకెట్లలో అంగరంగ వైభవంగా దేవమ్మ తల్లి జాతర..!

- వేల సంఖ్యలో తెగిన పొట్టేళ్లు, గొర్రెలు, మేకలు, కోళ్లు
- వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు
- విందులు, వినోదాలతో కిటకిటలాడిన రాకెట్ల గ్రామం
- కార్లు, ద్విచక్రవాహనాలు రాకపోకలతో స్తంభించిన ట్రాఫిక్
- పెద్ద సంఖ్యలో హాజరైన ఉమ్మడి జిల్లాలోని వీఐపీలు
- ఏరులై పారిన మద్యం, కిక్కిరిసిన మద్యం బెల్టు షాపులు



భక్తులతో కిటకిటలాడుతున్న దేవమ్మ తల్లి ఆలయ ప్రాంతం

**ఉరవకొండ, జనవరి 7 ప్రభాతవార్త**

ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో దేవమ్మ తల్లి జాతర బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈనెల 5వ తేదీ నుండి ప్రారంభమైన జాతరోత్సవాల్లో భాగంగా చుట్టుప్రక్కన గ్రామాల నుండే కాకుండా ఉమ్మడి జిల్లా, కర్నాటక ప్రాంతంలో ఉన్న వారు కూడా తమ బంధుమిత్రుల ఆహ్వానం మేరకు రాకెట్లకు చేరుకొని దేవమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించి విందులు, వినోదాలతో సంతోషంగా గడిపారు. జాతర సందర్భంగా గ్రామంలో వేల సంఖ్యలో పొట్టేళ్ళు, గొర్రెలు, మేకలు, కోళ్ళు కోసి, రకరకాల పిండి వంటలతో తమ ఆహ్వానం మేరకు జాతర హాజరైన బంధుమిత్రులకు విందు భోజనాలను అందించారు. రాకెట్ల జాతర సందర్భంగా అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి చిన్నముష్టూరు మొదలు రాకెట్ల గ్రామం వరకు ట్రాఫిక్ రద్దీ కనిపించింది. కార్లు, ద్విచక్రవాహనాలతో రోడ్లన్నీ కిక్కిరిసి కనిపించాయి. రాకెట్ల గ్రామంలోకి వెళ్లి అమ్మవారిని దర్శించుకొని విందులు ఆరగించి బయటికి రావడానికి అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. అనేక మంది గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకొని అవస్థలు పడ్డారు. ఇక మద్యం విషయానికొస్తే ఏరులై పారింది. ఆమిద్యాల శివార్లలోని మద్యం దుకాణం మొదలు దారి పొడవునా రోడ్డు పక్కనే యధేచ్చగా ఏర్పాటైన మద్యం బెల్టు షాపులు మద్యం ప్రియులతో కిక్కిరిసి కనిపించాయి. ఉరవకొండ, అనంతపురం నుండి మొదలు కళ్యాణదుర్గం వైపు నుండి రాకెట్లకు వచ్చే ప్రధాన రోడ్ల పక్కన ఎక్కడ చెట్లుంటే అక్కడ మద్యం ప్రియుల విందులు కనిపించాయి. జాతరకు వీఐపీలు, రాజకీయ నాయకులు, అధికారులు సైతం పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో వారు గ్రామంలోకి వచ్చి వెళ్లేందుకు ట్రాఫిక్ రద్దీ కారణంగా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. జాతర సందర్భంగా సుంకులమ్మ ఆలయ పరిసరాల్లో పిల్లలు ఆడుకునే స్టాల్స్ ఏర్పాటయ్యాయి. జాతర సందర్భంగా టీడీపీ నేత దేవినేని ధర్మతేజ ఆహ్వానం మేరకు అనంతపురం, హిందూపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, బి.కె.పార్థసారధి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు హాజరయ్యారు. స్వగ్రామంలో జరుగుతున్న జాతరలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఉరవకొండ సీఐ వివిధ సర్కిళ్ల పోలీసులతో గట్టి బందోబస్తు నిర్వహించారు.



ఆలయం ముందు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



సుంకలమ్మ ఆలయ సమీపంలో పిల్లల ఆటల బొమ్మలు

# బళ్లారి జోన్ కొత్త డిఐజిగా డాక్టర్ పి.ఎస్. హర్ష

**బళ్లారి జనవరి 7 ప్రభాతవార్త:**



ప్రభుత్వం బళ్లారి జోన్ కొత్త డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా డాక్టర్ పి.ఎస్. హర్షను నియమించింది, బుధవారం ఆయన అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. తరువాత, మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వం మరియు సీనియర్ అధికారులు చట్టపరమైన, నిష్పాక్షికమైన మరియు శాంతిభద్రతల వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారని ఆయన అన్నారు. బళ్లారి జోన్‌లోని బళ్లారి, విజయనగర్, రాయచూర్ మరియు కొప్పల్ జిల్లాలు ముఖ్యమైనవి మరియు శాంతిని ప్రేమించే జిల్లాలు, మరియు పోలీసు శాఖ శాంతిభద్రతలను కాపాడటానికి మరియు ప్రజలకు అనుకూలమైన పరిపాలనను అందించడానికి కట్టుబడి ఉంది.

## కొత్త ఎస్పీగా సుమన్ పన్నేకర్



జిల్లాకు కొత్త ఎస్పీగా సుమన్ డి. పన్నేకర్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయన బెంగళూరులో ఇంటెలిజెన్స్ విభాగం డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. జనవరి 01న కొత్త ఎస్పీగా వచ్చిన పవన్ నెజూర్ ఆ మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు. అయితే, జనవరి 1న సాయంత్రం జరిగిన బ్యానర్ కాల్పుల సంఘటనకు సంబంధించి ఆయనను మరుసటి రోజు సస్పెండ్ చేశారు. కొత్త ఎస్పీ సుమన్ పన్నేకర్ నియమితులయ్యారు.

02ATP07_02ATP07.qxd 07-01-2026 PM 11:00 Page 1



## ప్రభుత్వ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్దాం

- కార్పొరేషన్ చైర్మన్ వెంకట రాముడు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మన్

**సోమందేపల్లి జనవరి 7 ప్రభాతవార్త**

ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకు వెళ్దాం అంటూ సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరాముడు పేర్కొన్నారు బుధవారం మండల సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర సగర ఉప్పర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు హాజరయ్యా ర,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ"రాష్ట్ర వ్యాప్తంగా అభివృధి జరుగుతుంది, రాష్ట్రములోనీ అన్ని గ్రామాల్లో దిది రోడ్లు,తీగి రోడ్లు, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు,గోకులం షెడ్లు, సంక్షేమ పథకాలతో అభివృధి జరుగుతుంది.గత 5 సం లలో అభివృద్ధి లో శూన్యం అయినందున,నేడు విదీతి కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధియే దేయముగ పనిచేస్తున్నది" అని తెలియ జేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటలక్ష్మమ్మ, ఎంపీపీ, ఎంపిటిసిలు, సర్పంచులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి కెరీర్ ఫెస్ట్ లో తృతీయ బహుమతి సాధించిన కేజీబీవీ విద్యార్థులు



జిల్లా స్థాయి బహుమతి సాధించిన విద్యార్థులతో ఎస్ఓ

**అమరాపురం జనవరి 7 ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లా కొత్తచెరువులో నిర్వహించిన జిల్లా స్థాయి కెరీర్ ఫీస్ట్ కార్యక్రమంలో అమరాపురం కేజీబీవీ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభను ప్రదర్శించి తృతీయ బహుమతిని సాధించినట్లు ఎస్ఓ జానకి దేవి తెలిపారు.కృత్రిమ మేధస్సు అంశంపై జి అక్షిత, ఆర్ చైత్ర అనే 9వ తరగతి విద్యార్థులు రూపొందించిన మోడల్ ఉత్తమ మోడల్‌గా ఎంపికై జిల్లా స్థాయిలో ప్రశంసలు అందుకోవడం పట్ల ఎస్ ఓ జానకి దేవి తోపాటు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్ ఓ మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకత, ఆలోచనా శక్తి, సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు.తక్కువ వనరులతో కూడిన పరిస్థితుల్లోనూ విద్యార్థులు చూపిన ప్రతిభ మేధాశక్తికి నిదర్శనం అన్నారు. కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయుల మార్గనిర్దేశం ప్రోత్సాహం వల్లే విద్యార్థులు జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి పొందడానికి సాధ్యమైందని తెలిపారు. ఇలానే ప్రతి ఒక్క విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని తాము కూడా భవిష్యత్తులో మరిన్ని శాస్త్రీయసాంకేతిక కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలోవిజయాలను సాధించాలని అధికారులు, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది



మాట్లాడుతున్న విద్యార్థి సంఘం నాయకులు

**హిందూపురం టౌన్ జనవరి 07 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం నడుస్తుందని విద్యార్థి సంఘం నాయకులు ఆరోపించారు. విద్యార్థి సంఘాలపై కూటమి ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు నిరసనగా బుధవారం విలేకరుల సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు మనోజ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు బాబావలి, వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు కదిరిష్, ఎన్ ఎస్ యు వై పట్టణ అధ్యక్షుడు భరత్ చంద్ర తదితరులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ కేసులు బనా యిస్తూ రౌడీ షీటర్ లో ఓపెన్ చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వస్తే విద్యార్థులకు విద్యార్థి సంఘం నాయకులకు ఇలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని అన్ని పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన నారా లోకేష్ ఎక్కడున్నారంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థి సంఘం యువజన సంఘం నాయకుల పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనూక్, బాలరాజు, చింటూ, వెంకీ పాల్గొన్నారు.

## బిసి వెల్ఫేర్ బాలుర హస్టల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు

**మడకశిర జనవరి 07 ప్రభాతవార్త**



పట్టణంలోని బిసి బాలుర వెల్ఫేర్ హస్టల్ నందు బుధవారం జడ్డి ఆర్.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు. ఈసందర్భంగా జడ్జి ఆర్. అశోక్ కుమార్ వివిధ చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హస్టల్ వార్డెన్ మొహమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.

← మాట్లాడుతున్న జడ్జి ఆర్. అశోక్ కుమార్

## పేకాట స్థావరంపై దాడులు

### పదిమంది అరెస్ట్..

**మడకశిర టౌన్ జనవరి 7 ప్రభాతవార్త**



పేకాట ఆడేవారిని పట్టుకున్న దృశ్యం

మడకశిర మండల పరిధిలోని మరువపల్లి గ్రామ సమీపంలో ముళ్లపదల్లో బుధవారం మధ్యాహ్నం కొందరు వ్యక్తులు నగదుతో పేకాట ఆడుతుండగా విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై, లావణ్య తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరం పై దాడి చేశారు.ఈ దాడిలో పదిమంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ. 25,250 రూపాయల నగదు,పేక ముక్కలను స్వాధీనం చేసుకుని నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు వెల్లడించారు. చట్ట ప్రకారం పదిమంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై లావణ్య వివరించారు. మడకశిర మండలంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## ఎస్సి కమిషన్ సభ్యురాలికి ఘనసత్కారం



కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

**లేపాక్షి, జనవరి 7 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలో ఎస్సీ కమిషన్ సభ్యురాలిగా నూతనంగా ఎంపికైన రామాంజనమ్మను టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్క రించారు. బుధవారం టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామాంజనమ్మను పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి రామాంజనమ్మ కుటుంబం తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసిందన్నారు. ఆమె సేవలను గుర్తించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఒక్కసారి లేపాక్షి మండల జెడ్పిటిసిగా అవకాశం కల్పించిందన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీలో తెలుగు మహిళగా పలు హోదాల్లో పార్టీకి సేవలు అందించిందన్నారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్‌కుమార్, మారుతీప్రసాద్, సిరివరం కిష్టప్ప, అంగడి అంజి, కొండూరు సర్పంచు సిద్ధార్థ్, గనిబిపల్లి శివశంకర్, డైరీ శ్రీరామప్ప, షేక్షావలి, డిష్ మంజు, కంచిసముద్రం చంద్రశేఖర్‌గౌడ్, మూర్తి, మంజునాథ్, అరుణ, నరస, తిప్పారెడ్డి, అశ్వర్థ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కాటేపల్లిలో రైతులకు పాసుబుక్కుల పంపిణీ



పాసుబుక్కులు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

**గోరంట్ల, జనవరి 7 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన భూమి రీ సర్వే ద్వారా ప్రజల భూముల యొక్క సరిహద్దులు, భూ సమస్యల పరిష్కారాలు ఏకకాలంలో పరిష్కరించబడ్డాయని టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి అభిప్రాయపడ్డారు. మంత్రి ఎస్.సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల మండలం కాటేపల్లి గ్రామంలో రీ సర్వేకు సంబంధించిన పాసుబుక్కులను కాటేపల్లి గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన గ్రామసభ ద్వారా నూతన పాసు పుస్తకాలను అందచేశారు. గోరంట్ల మండలం అధికారుల సమక్షంలో పంపిణీ చేసిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి నరేష్‌కుమార్, గోరంట్ల మేజర్ సర్పంచు సరోజ నాగేనాయక్, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, 5 మ్యాన్ కమిటీ గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తియాదవ్, మాజీ ఏపీ ఎన్జీఒ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, మాజీ సర్పంచు నీడిమామిడప్ప, బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఉత్తమరెడ్డి, పంచాయతీ అధ్యక్షులు జయచంద్రారెడ్డి, మనోహర్, సహకారసంఘం అధ్యక్షులు జయచంద్ర, మూర్తి, గంగాధర్, మల్లిఖార్జున, డీలర్లు, సుధాకర్, ప్రసాద్, ఇర్షాద్, కాటేపల్లి అంజి, పసుపులేటి శ్రీనివాసులు, ప్రతాప్‌నాయుడు, చలం, భాస్కరరెడ్డి, మేదర శ్రీనివాసులు, అంజి, ప్రకాష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ రోహిత్, గంగంపల్లి సుబహన్, శ్రీశైలం శ్రీనివాసులు, కూటమి నాయకులు, పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పట్టాదారుపాసుపుస్తకాలు పంపిణీ



పట్టాదారుపాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**చిలమత్తూరు, జనవరి 7 ప్రభాతవార్త**

మండలంలోని దేమకేతేపల్లి గ్రామపంచాయతీ యజ్ఞశెట్టిపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన రీ సర్వే అయిన పొలాలకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలను సంబంధిత రైతులకు యజ్ఞశెట్టిపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో కూటమి నాయకుల చేతులమీదుగా పంపిణీ చేశారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పట్టాదారుపాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, జనసేన ప్రవీణ్, రంగారెడ్డి, అంజనప్ప, నందిశప్ప, గోపిస్వామి, రంగస్వామి, వేణు, శ్రీనివాస్‌రెడ్డి, చంద్ర, మంజునాథ్, కృష్ణమూర్తి, మల్లికార్జున, శ్రీనివాస్, నాగేంద్ర, నారాయణస్వామి, గోపినాథ్, సురేష్, రాజు, సతీష్, శివశంకర్, డిప్యూటీ తహశీల్దార్ జగన్నాథ్, విఆర్ఒ రఘు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఏడుగురిపై పిచ్చి కుక్క స్వైర విహారం

*- కుక్క దాడిలో గాయపడిన వారు చికిత్స కెళ్తే ఆసుపత్రిలో మందులు లేవట*



రొళ్ల ఆసుపత్రిలో కుక్కదాడిలో గాయపడిన వారు చికిత్స పొందుతున్న దృశ్యం

**అగళి, జనవరి 7 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మధూడి ఎస్సీ కాలనీ వాసులపై పిచ్చి కుక్క స్వైర విరం చేసింది. ఏడుగురిని విచక్షణ రహితంగా కరిచి గాయపర్చింది. ఒక సందర్భంలో ఆ వీధిలో వారంతా కుక్క దాడి చేస్తుండటంతో భయాందోళనకు గురయ్యారు. ఎవరిని పడితే వారిని, ఎక్కడ పడితే అక్కడ కుక్క కరవడం మూలంగా ఆ కాలనీ వాసులంతా ఏకమై పిచ్చి కుక్కను చంపి వేశారు. అందుకు ఆ కుక్కను పెంచి పోషించిన యజమాని కాలనీ వాసులపై వాగ్వివాదానికి దిగాడు. ఎడుగురు కుక్కదాడిలో రక్తగాయాలై చికిత్స కోసం అగళి ప్రాథమిక ఆసుపత్రికి వెళ్లగా అక్కడ రెబిస్ వ్యాక్సిన్ లేదని, ఉన్న సిబ్బంది కుక్క దాడికి గురైన వారు చెప్పడంతో వారిని తీసుకెళ్లిన వారు రొళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడ వైద ్యం చేయించారు. కోట్లాది రూపాయలు వ్యయం చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్లు, సిబ్బంది ఉన్న అసలైన వ్యాక్సిన్ లేకపోవడంతో ప్రజలు ఆసుపత్రి సిబ్బందిని, డాక్టర్లను మందులు అందుబాటులో లేకుంటే ఏం పరిస్థితి అని ప్రశ్నించారు. సత్వరమే కుక్క, పాముకాటుకు వ్యాక్సిన్ తెచ్చి పెట్టాలని మండల ప్రజలు కోరారు. కుక్క దాడికి గురైన వారిని రొళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో కన్వీనర్ తిప్పేస్వామి, సర్పంచు శివన్న, రాజన్న, నాగరాజు తదితరులు పరామర్శించారు.

## పునరుత్పాదక శక్తి ప్రాజెక్టుల అమలులో వేగం పెంచాలి

- పునరుత్పాదక శక్తి పవర్ ప్రాజెక్టుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్

**పుట్టపర్తి, జనవరి 7, ప్రభాతవార్త**

జిల్లాలో ఏర్పాటు చేస్తున్న పునరుత్పాదక శక్తి పవర్ ప్రాజెక్టుల అమలులో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ హాలులో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలో అమలవుతున్న పునరుత్పాదక శక్తి పవర్ ప్రాజెక్టులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పునరుత్పాదక శక్తి ప్రాజెక్టులు జిల్లాలో ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. జిల్లాను హరిత శక్తి కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

ఇందుకు సంబంధించిన భూసర్వేలు, సాంకేతిక అంశాలు, అనుమతుల ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి రెవెన్యూ డివిజనల్ అధికారి, మండల తహసీల్దార్ తమ పరిధిలోని ఈ పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన సర్వేలను త్వరితగతిన పూర్తి చేసి, అవసరమైన ప్రతిపాదనలను జిల్లా కార్యాలయానికి సమర్పించాలన్నారు. ప్రాజెక్టుల అమలులో ఎలాంటి ఆలస్యం జరగకుండా సమన్వయంతో పని చేయాలని,



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

పెట్టుబడిదారులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్, డీఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీఓలు సువర్ణ, మహేష్, వివిఎస్ శర్మ, ఆనందకుమార్, ఎన్.పి.కుంట, కనగనపల్లి, తలుపుల, రొద్దం, మడకశిర, రామగిరి మండలాల తహసీల్దార్లు, నెడ్‌క్యాప్ అధికారులు, వివిధ కంపెనీల దెవలపర్లు తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ...!



వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీలు

**ధర్మవరం,జనవరి7,ప్రభాతవార్త**

ధర్మవరంలో బుధవారం శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పి వి సతీష్ కుమార్ వార్తా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీతోపాటు అడిషనల్ ఎస్పీ అంకిత సురాని, ధర్మవరం డి.ఎస్.పి హేమంత్ కుమార్, మరియు ధర్మవరం పోలీసు సబ్ డివిజన్ సిఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి వి సతీష్ కుమార్ మాట్లాడుతూ... వార్తల సేకరణలోనూ, వార్తల ప్రచురణలోనూ పారదర్శకత ఉండే విధంగా చూసుకోవాలని... సమాజానికి ఉపయోగపడే విధంగా మంచి కథనాలు ప్రచురించాలని అంతేకాకుండా సమాజం పట్ల ప్రజల జీవన విధానాల పట్ల అవగాహన కల్పించే విధంగా ప్రస్తుతం ఉన్న జనరేషన్ కు అందుబాటులో ఉండే విధంగా పారదర్శకంగా వార్తల ప్రచురణ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పోలీసు సబ్ డివిజన్ పోలీస్ అధికారులు వార్త పత్రిక ప్రతినిధుల బృందం జానపాటి మోహన్,ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ



పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న అధికారులు నేతలు

**బత్తలపల్లి, జనవరి 7 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల మేలుకోసం నిర్వహిస్తున్న మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు అధికారులు టిడిపి నేతలు పేర్కొన్నారు.బుధవారం మండలంలోని రాఘవంపల్లి గ్రామంలో రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు.ఈ కార్యక్రమములో తహసిల్దార్ స్వర్ణలత, మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు,సూర్య ప్రకాష్,లక్ష్మీనారాయణ, సర్పంచ్ చిన్న మునలప్ప,మండల శీన,డీలర్ తిరుపతయ్య,గొర్తి శివయ్య,దామోదర్ నాయుడు,కృష్ణమూర్తి, కాటమయ్య,అంజి, బోయపాటి రాము, దిలీప్,కుంటాల రాము, సదాశివ,లక్ష్మీనారాయణ,వీఆర్వోలు ప్రసాద్, ముత్యాలప్ప, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ ఎస్పీ

**కనగానపల్లి జనవరి 7 ప్రభాతవార్త**



రికార్డులను తనిఖీ చేస్తున్న ఏఎస్పి అంకిత సురాని

జిల్లాలో శాంతి భద్రతలు పటిష్టంగా ఉండేలా, నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అడిషనల్ ఎస్పీ అంకిత సురాని పోలీస్ సిబ్బందికి ఆదేశించారు. బుధ వారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆమె తనిఖీ చేసి, స్టేషన్ పనితీరు, రికార్డులు, లాకప్ గదులు, మహిళా హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. ప్రజలతో మర్యాదగా,బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పెంచాలని, రాత్రి గస్తీలను బలోపేతం చేయాలని తెలిపారు. సమస్యాత్మక గ్రామాల్లో నైట్ హాల్ట్‌లు నిర్వహించి, సైబర్ మోసాలు, మహిళలు, పిల్లలపై జరిగే నేరాల నివారణపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు, పాత నేరస్తులపై కఠిన నిఘా పెట్టాలని, పేకాట, గంజాయి, అక్రమ మద్యం వంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామగిరి సీఐ శ్రీధర్, ఎస్ఐ రిజ్వాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు నూతన పెన్షన్ అమలు చేయాలి



డప్పు కళాకారులు సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**కొత్తచెరువు జనవరి 7 ప్రభాతవార్త.**

కొత్తచెరువు మండల కేంద్రంలో డప్పు కళాకారుల సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో తమ సమస్యల పైన ధర్నా నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న డప్పు కళాకారులు తల్లి రావాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయాలి, నూతన పెన్షన్ విధానాన్ని అమలు చేసి 4000 నుంచి 7000 రూపాయలకే పెంచాలి , ఇల్లు లేని డప్పు కళాకారులకు ఇంటి స్థలం కేటాయించాలి, భూమిలేని డప్పు కళాకారులకు రెండు ఎకరాల భూమి ఇవ్వాలని ప్రభుత్వం కోరారు కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎంవి రమణ, జిల్లా అధ్యక్షులు తలమర్ల రామాంజనేయులు, కోడప గానిపల్లి సంజీవప్ప, వరదరాజులు, నాగప్ప, బండ్లపల్లి నరసింహులు, ఓబుళపతి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## కంది సాగు రైతులకు గిట్టుబాటు ధరలు

**మధ్యవర్తుల చేత మోసపోకుండా...కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**ధర్మవరం రూరల్ జనవరి 7 ప్రభాతవార్త**



కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న హరీష్ బాబు

కంది సాగు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడమే కాకుండా మధ్యవర్తుల చేత రైతన్నలు మోసపోకుండా ఖచ్చితమైన తూకాలతో కొనుగోలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కార్యాలయ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలో బుధవారం ఖరీఫ్ సాగు కందులు కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., రైతులు పండించిన ప్రతి గింజకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాలు రైతులకు బలమైన భరోసాగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం కందుల కొనుగోలు కోసం కనీస మద్దతు ధరను క్వింటాలుకు రూ.8,000గా నిర్ణయించిందని తెలిపారు. ప్రతి రైతు నుండి ఒక ఎకరాకు గరిష్టంగా 4.25 క్వింటాల వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతుకు ఎకరాల పరిమితి ఏదీ లేదని స్పష్టం చేశారు. కందుల సేకరణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఏపీ మార్క్ ఫెడ్ నిర్దేశించిన కనీస నాణ్యత ప్రమా ణాలను రైతులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్, మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, బీజేపీ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, బీజేపీ ఓబిసి జిల్లా అధ్యక్షులు అనిల్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆజాద్ బాబు, గ్రామ కమిటీ సభ్యులు నారాయణస్వామి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రం వద్ద జరుగుతున్న పనులను పరిశీలించిన అధికారులు..



పంచాయతీ కార్మికులు చేస్తున్న పనులను పరిశీలిస్తున్న అధికారులు.

**అనంతపురం రూరల్, జనవరి 07 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రాచనపల్లి పంచాయతీ లోని చెత్త నుంచి సంపద సూచించే కేంద్రం వద్ద పరిశుభ్ర పనులు పంచాయతీ కార్మికులు చేపట్టడంతో నా పనులను డిపిఆర్సి అధికారిని సౌజన్య, పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలి బుధవారం పరిశీలించి కేంద్రం చుట్టుపక్కల అంతా పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్మికులకు వారు తెలియజేశారు.

## సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు

రైతులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం: మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి





సాగునీటి కోసం బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, నీరు లేక ఎండిపోయిన పీఏబీఆర్ కాలువ

**తాడిమర్రి జనవరి 7 (ప్రభాతవార్త)**

మండలంలోని పీఏబీఆర్ కాల్వను వైఎస్సార్సీపి ధర్మవరం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి బుధవారం మేడిమేకల పల్లి వద్ద నుండి మన్నేల వరకు నీరు లేని కాలువను పరిశీలించుకుంటూ బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఎగువన కురిసిన భారీ వర్షాలతో రిజర్వాయర్లు నిండి నీరు వృధాగా సముద్రం పాలవుతున్న పీఏబీఆర్ కాలువ ద్వారా తాడిమర్రి, బత్తలపల్లి మండలాల చెరువులకు చుక్కనీరు వదలక పోవడం రైతుల మీద కూటమి ప్రభుత్వం కక్ష సాధిస్తుందని అన్నారు. తాడిమర్రి మండలంలో ఎక్కువగా బోరుబావులు మీద ఆధారపడిన రైతులు ఆర్టికల్చర్ పంటలు చీని, దానిమ్మ, అరటి, ఎక్కువ సాగు చేస్తున్నారు. ఈసారి కాలం ద్వారా నీరు చెరువుల నింపకపోతే బోరు బావులు ఎండిపోయి చేతికి వచ్చే పంటలు నిట్ట నిలువునా ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. వైఎస్ఆర్సిపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికైనా పీఏబీఆర్ కాలువ ద్వారా మండలంలోని అన్ని చెరువులు నింపి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జోల్ రెడ్డి అశ్వర్థ, పోరాళ్ళ భాస్కర్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు,మండల కన్వీనర్ రామాంజనేయులు, మండల యూత్ కన్వీనర్ సిద్దే మోహన్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు బాబా, విద్యార్థి విభాగం అధ్యక్షుడు మదన్ మోహన్ రెడ్డి, మద మంచి మల్లికార్జున నాయుడు, గుజ్జల హనుమంతు, అల్లే సాయినాథ్ రెడ్డి, బాల రమణారెడ్డి, విశ్వనాథ్, సిద్దే రవీందర్ రెడ్డి, శ్రీనివాసులు, పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు ప్రజలు పాల్గొన్నారు

## .పెనకచర్ల డ్యాంలో చేప పిల్లలు విడుదల..

గార్లదిన్నె, జనవరి 07,ప్రభాతవార్త: పెనకచర్ల డ్యాంలో మత్స్య సంపద అభి వృద్ధి లక్ష్య ంగా చేప పిల్లల ను విడిచే కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్ర మంలో శింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణి శ్రీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె స్వయంగా చేప పిల్లలను నీటిలో విడిచివేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ,



డ్యాంలో చేప పిల్లలు విడుదల కార్యక్రమంలో పాల్గొన్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.

డ్యాంలో చేప పిల్లలను విడుదల చేయడం ద్వారా మత్స్య సంపద పెరిగి, మత్స్యకారులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో చేప పిల్లల పంపిణీ వంటి కార్యక్రమాలు మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. అలాగే సహజ వనరుల సంరక్షణతో పాటు జల వనరుల సద్వి నియోగం ఎంతో ముఖ్యమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి. ఈరమ్మ, ఎంపిడిఓ ఎం. గోపాల్, ఎప్డిఓ లక్ష్మీనారాయణ ,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సం ఖ్యలో పాల్గొన్నారు. వారు చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించడంలో సహక రించారు. డ్యాంలో చేపల పెంపకం ద్వారా భవిష్యత్తులో మరింత ఉపాధి అవకాశాలు కలుగుతాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## .రైస్ మిల్లుల నిర్లక్ష్యం.. రహదారి మీద ప్రాణాల ఆడ్పోరు!

గార్లదిన్నె, జనవరి07, ప్రభాతవార్త: కల్లూరు గ్రామంలోని అనుమ తులు లేని రైస్ మిల్లులు జాతీ య రహదారి 44 వద్ద వరి పొట్టును రోడ్డు పైన వదిలివేయ డంతో వాహనదారులు ప్రాణాల కు ఎదురెచ్చుతున్న పరిస్థితి నెలకొంది. ఇలాంటి మిల్లులపై పొల్యూషన్ అధికారి ఈ.ఈ. శశి కళ నేతృత్వంలో మెరుపు తని ఖీలు నిర్వహించి, అనుమతులు లేని యాజమాన్యా లకు నోటీసులు జారీ చేశారు.స్థానికులు ఫిర్యాదులు చేసు న్నారు,"ఇప్పటి వరకు మిల్లుల నిర్లక్ష్యం వలన జరిగిన ప్రమాదాల బాధితులు ఎవరు? అధికారులు ఎందు కు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారు?" అని. గతంలో పెన్నార్ బ్రిడ్జి సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదానికి కూడా ఈ మిల్లుల నిర్లక్ష్యం కారణమని స్థానికులు ఆరోపిస్తు న్నారు.పొల్యూషన్ శాఖ హెచ్చరి స్తోంది: వరిపొట్టు రహదారిపై వదిలితే కఠిన చర్యలు తప్పవు. తాజ్, మల్లికార్జున, వాణి రైస్ మిల్లులు వెంటనే అనుమ తులు, రిన్యూవల్స్ పూర్తి చేయాలి అని ఆదేశాలు జారీ చేశారు..



పొల్యూషన్ అధికారి ఈ.ఈ. శశికళ నాయకత్వంలో రైస్ మిల్లులపై నిర్వహించిన ముఠా తనిఖీలు

## గార్లదిన్నె మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

.గార్లదిన్నె, జనవరి 07,ప్రభాతవార్త: గార్లదిన్నె మండలంలోని శిరివరం, కనంపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు అధిక యూరియా వినియోగం వల్ల మట్టిలో చౌడు పెరగడం, పోషకాల శోషణ తగ్గడం, పంట నాణ్యత దెబ్బతినే ప్రమాదాలు ఉన్నాయని అవగాహన కల్పించారు. రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలను తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. అనంతరం కనంపల్లి గ్రామంలో రైతు ప్రభాకర్ సాగు చేసిన కంది పంటలో పంటకోత ప్రయోగాలు నిర్వహించగా, ఎకరానికి సుమారు 125 కిలోగ్రాముల దిగుబడి వస్తుందని తెలిపారు.



కంది పంటకోత ప్రయోగాలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి.

## గార్లదిన్నె తహసీల్దార్ కార్యాలయంలో వార్త క్యాలెండర్ ఆవిష్కరణ..

గార్లదిన్నె, జనవరి 07,ప్రభాతవార్త: గార్లదిన్నె తహసీల్దార్ కార్యాలయంలో వార్త క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ బి. ఈరమ్మ, గార్లదిన్నె గ్రామ సర్పంచ్ వరికూటి సుబ్బమ్మలు ముఖ్య అతిథులుగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్త పత్రిక ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి సమాజానికి దిశానిర్దేశం చేస్తోందని ప్రశంసించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం.

## బాల సదనంలో అనాధ పిల్లల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం
### - శింగనమల ఐసిడిఎస్ సిడిపిఓ చల్లా లలిత

శింగనమల, జనవరి 7 ప్రభాతవార్త
జిల్లా కేంద్రంలోని బుడ్డప్ప నగర్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల సదనంలో ప్రవేశం కోసం అర్హులైన అమ్మాయిల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శింగనమల ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ చల్లా లలిత పేర్కొన్నారు. బుధవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ తల్లి, దండ్రి ఇద్దరు లేని, తల్లి లేక తండ్రి లేని నిరుపేద కుటుం బానికి చెందిన అమ్మాయిలకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. ఆరేళ్ల పైబడి 11 సంవత్సరాలు లోపు వయస్సు కలిగిన అమ్మాయిలు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. బాల సదనంలో చేరే అమ్మాయిలకు ఒకటి నుంచి 5వ తరగతి వరకు ఉచిత విద్యతోపాటు ట్యూషన్, లైబ్రేరీ, వైద్యం, ఆహ్లాదకర వాతావరణం, ఆటలు, మెనూ ప్రకారం మంచి భోజనం, వసతి కల్పించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 6309939275, 8639468664 నెంబర్లలో సంప్రదించాలన్నారు.



సిడిపిఓ చల్లాలలిత

## వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వానికి ప్రవాసాంధ్రులు సంఘీభావం
### - వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, జనవరి 7 ప్రభాతవార్త
ప్రవాసాంధ్రుల సమన్వయంతో వైఎస్ఆర్‌సిపి గ్లోబల్ స్థాయిలో బలపడు తోందని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రవాస నేతలు వైఎస్ఆర్‌సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రె డ్డిని తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాల యంలో ఆలూరు సాంబశివా రెడ్డి సమక్షంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఉన్న విశ్వాసమే ప్రపంచ వ్యాప్తంగా లభిస్తున్న మద్దతుకు కారణమని పేర్కొంటూ ప్రవాసాంధ్రులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫినిక్స్‌కు చెందిన ధీరజ్, ఆస్ట్రేలియా (అడిలేట్) నుంచి వంశీ, జర్మనీ నుంచి అభినయ్, గురు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



: వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితో ప్రవాసాంధ్రులు

## గుంటూరు రామాంజనేయులు వైకుంఠ సమారాధనలో పరిటాల సునీత, శ్రీరామ్
### - గత నెల 24న అమెరికాలో మరణించిన రామాంజనేయులు
### - బెంగళూరులో జరిగిన వైకుంఠ సమారాధన కార్యక్రమం

అనంతపురం, జనవరి 7 ప్రభాతవార్త బ్యూరో
రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మరిది (చెల్లెలు భర్త) గుంటూరు రామాంజనేయులు వైకుంఠ సమారాధన కార్యక్రమం బెంగళూరులో నిర్వహించారు. ఆత్మకూరు మండలం పి.సిద్దరాంపురం గ్రామానికి చెందిన గుంటూరు రామాంజనేయులు గత నెల 24వ తేదిన అమెరికాలో గుండెపోటుతో మరణించారు. పరిటాల సునీత చెల్లెలు లక్ష్మి భర్త అయిన రామాంజనేయులు దంపతులు బెంగళూరులో స్థిరపడ్డారు. వారి పెద్ద కుమారుడు మంజునాథ్‌కు ఇటీవల కుమారుడు జన్మించగా గత నెల 13వ తేదిన రామాంజనేయులు దంపతులు అమెరికా వెళ్లారు.
కుటుంబ సభ్యులంతా సంతోషంగా గడుపు తున్న సమయంలో రామాంజనేయులు తెల్లవారు జామున హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు. గత బుధవారం రోజు అమెరికా నుంచి రామాంజినేయులు పార్థివదేహం బెంగళూరుకు తీసుకొచ్చి అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. ఈ బుధవారం బెంగళూరులో రామాంజినేయులు వైకుంఠ సమారాధన కార్యక్ర మం నిర్వహి ంచగా ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. రామాంజినేయులు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. రామాంజినేయులు మృతి నుంచి భార్య, పిల్లలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



నివాళులు అర్పిస్తున్న పరిటాల సునీత తదితరులు

## ఎన్నికలలో హామీలు చేయమని అడిగితే విద్యార్థి యువజన సంఘాల నాయకుల పైన అక్రమ కేసు..?
### - రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం - ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ పిడిఎస్యు ఎన్ఎస్యుఐ ఏఐఎస్‌బి వైయస్సార్ విద్యార్థి విభాగం బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య

అనంతపురం న్యూటౌన్, జనవరి 7 ప్రభాతవార్త
రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని విద్యార్థి యువజన సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న నాయకుల పైన అక్రమ కేసులు బనాయించి రౌడీషీట్లు ఓపెన్ చేయడాన్ని ఖండిస్తూ ఈరోజు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం నందు పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కోట్రేష్, ఎన్ఎస్‌యువై రాష్ట్ర సమన్వయకర్త నరేష్, వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వి, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ, విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురే ష్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వం ఎన్ని కలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న విద్యార్థి యువజన సంఘాల నాయకుల పైన రాష్ట్రవ్యాప్తంగా కొన్ని జిల్లాలలో అక్రమ కేసులు బనాయిస్తూ రౌడీషీట్లు ఓపెన్ చేస్తూ జైలుకు పంపడాన్ని ఖండిం చారు.. ఈ రాష్ట్రంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు మీ ఇంట్లో ఉన్నటువంటి ఆస్తులు అడగడం లేదు ఎన్నికలలో ఏవైతే హామీలు ఇచ్చారో విద్యార్థులకు యువజనలకు వాటిని అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఉద్యమాలు చేస్తే గత ప్రభుత్వంలో ఈ ప్రభుత్వంలో పెట్టినటువంటి దొంగ కేసులను బయటికి తోడి విద్యార్థి యువజన సం ఘాల నాయకులను జైలుకు పంపుతూ రౌడీషీట్లు ఓపెన్ చేస్తున్నారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు హనుమంతు, వినోద్, ధనుంజయ, శ్రీనివాసులు, మంజునాథ్, పులి, కార్తికేయ, శేఖర్, నవీన్, నాని, సమీర్, బాబ్జాన్, తేజ, సాయి,చరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ పిడిఎస్యు ఎన్ఎ స్యుఐ ఏఐఎస్‌బి వైయస్సార్ విద్యార్థి విభా గం బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య నేతలు

## ఉపాధ్యాయులపై దాడి చేయడం దారుణం

అనంతపురం న్యూటౌన్, జనవరి 7 ప్రభాతవార్త
గత శనివారం అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని కాంతి కిరణ్ ప్రైవేట్ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థినిని మందలించిన ఉపాధ్యాయినిపై సదరు విద్యార్థిని తల్లిదండ్రులు దాడి జరిపి చేయిచేసుకోవడం దురదృష్టకరం. ఆమెను విచక్షణారహితంగా కొట్టడము వల్ల ఇతర ఉపాధ్యాయులు కూడా భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ సంఘటనను నిరసిస్తూ నిన్నటి రోజు గుంతకల్లు పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు బంద్ నిర్వహించాయి.
ప్రైవేట్ ఉపాధ్యాయుల పైన, పాఠశాలల పైన ఇలాంటి దాడులను ఖండిస్తూ ర్యాలీ కూడా నిర్వహించారు. ఈ ర్యాలీకి అన్ని ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖాధి కారి ద్వారా కలెక్టర్‌కి కూడా మా విన్నపము. ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా మా పాఠశాలలకు, మా ప్రైవేట్ పాఠశాలల యాజ మాన్యం వారికి తగినంత రక్షణ కల్పించండి అని మనవి. ఇలాంటి విషయా లకు తోడుగా విద్యార్థి సంఘాల వారు తల్లిదండ్రులకు మద్దతునిస్తూ మా ఉనికిని ప్రశ్నార్థకంగా మార్చేస్తున్నారు. ఇటువంటి అమానుషీయ సంఘటనల పట్ల మా ఆందోళనను పరిగణ నలోకి తీసుకొని మా ప్రైవేట్ పాఠశాలలకు అందులో పనిచేస్తున్న ఉపాధ్యాయ ఉపాధ్యాయినిలకు రక్షణ కల్పించే పరంగా న్యాయం చేయాలని మిమ్మ ల్ని కోరుతున్నాం. సత్వరమే మీ స్పందనను తెలిపి మా ఉనికిని కాపాడమని జిల్లా విద్యా అధి కారిని కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో స్టేట్ కోఆర్డి నేట ర్ కుసుమ పుల్లారెడ్డి, హానర బుల్ ప్రెసిడెంట్ నాయుడు, జిల్లా ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ రవిశంకర్ ప్రసాద్, జిల్లా ట్రెజరర్ శ్రీనాథ్, టౌన్ ప్రెసిడెంట్, స్టేట్ కన్వీనర్ నాగరాజు గారు పాల్గొన్నారు.



డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు పాధ్యాయులు

## ఎస్‌టియు 10వ తరగతి స్టడీ మెటీరియల్ డిప్యూటీ విద్యాశాఖాధికారిచే పంపిణీ

అనంతపురం న్యూటౌన్, జనవరి 7 ప్రభాతవార్త
10వ తరగతిలో మెరుగైన మార్కులు సాధించడానికి ఎస్‌టియు రాష్ట్ర అకడమిక్ కమిటీ రూపొందించిన 10వ తరగతి విద్యార్థుల కోసం ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్‌ను కస్తూర్బా నగరపాలక ఉన్నత పాఠశాలలో దాత రాధ సహకారంతో బుధవారం 165 మంది విద్యార్థినీ, విద్యార్థులకు జిల్లా డిప్యూటీ విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిప్యూటీ విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించడానికి నిష్ణాతుల చేత తయారు చేయబడిన ఈ స్టడీ మెటీరియల్ 100 మార్కుల సాధన కొరకు సంపూర్ణంగా ఉపయోగపడుతుందని, పేద విద్యార్థుల మెరుగైన ఫలితాలకోసం ఉచితంగా పంపిణీ చేసే ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్టడీ మెటీరియల్ దాత ఉపాధ్యాయిని రాధని డివైఇఒ ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని వాసుకి, దాత, రాధ, నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ ఫణి భూషణ్, గంగాధర్, యుగంధర్, నరసింహులు, మల్లికార్జున మాట్లాడుతూ.. ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని, ఉంటుందని, గతంలో ఈ స్టడీ మెటీరియల్ నందు దాదాపుగా ఎక్కువ ప్రశ్నలు రావడం జరిగిందని, ఈ సంవత్సరం మార్చిలో జరగబోయే ఎస్ఎస్‌సి పరీక్షల్లో ఈ స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులు చక్కగా సాధన చేసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులైన రామాంజులమ్మ, హైమావతి బాయి, రాధా లక్ష్మి, హిమబిందు, నారాయణ స్వామి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీధి విక్రయ వ్యాపారుల కడుపు కొట్టొద్దు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా

అనంతపురం జనవరి 7 ప్రభాతవార్త
కాయగూరలు,పండ్లు,టెంకాయ లు, పూల వ్యాపారం, టీ దుకాణం వంటి చిన్న చిన్న వ్యాపారాలు చేసు కుంటున్న వీధి విక్రయ వ్యాపారు ల పట్ల అనంతపురం నగర పాలక సంస్థ అధికారులు వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ బుధవారం నగర పాలక సమస్త కమిషనర్ కార్యాలయం ముందు సిపిఐ నగర సమితి ఆధ్వ ర్యం లో ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాకు నగర సహాయ కార్య దర్శి బి రమణ అధ్యక్షతన ధర్నా ని ర్వహించారు, ఈ కార్యక్రమానికి నగ ర కార్యదర్శి ఎన్ శ్రీరాములు ము ఖ్య అతిథిగా పాల్గొన్నారు. వీధి విక్రయ దారుల పట్ల అధికారుల వైఖరి నశించాలి! పేద వ్యాపారస్తుల పొట్టను కొట్టొద్దు!! సిపిఐ జిందాబాద్!! అంటూ పెద్ద ఎత్తున కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ నగరంలోని తాడిపత్రి బస్టాం డ్ సమీపాన వివిధ రకాల వ్యాపారా లను గత 30 సంవత్సరాలుగా వ్యాపా రం చేసుకొని జీవనం సాగిస్తున్న వీధి విక్రయ దారుల పట్ల ఇటీవల కాలం లో నగరపాలక సంస్థ అధికారులు ఆ స్థలాలను ఖాళీ చేయాలని చెప్పడం భావ్యం కాదన్నారు. అభివృద్ధికి ఎవరు వ్యతిరేకులు కారని అభివృద్ధి పేరుతో పేదల కడుపు కొట్టడానికి వారి కుటుంబాలను రోడ్డున పడివేయాలని చూస్తే మాత్రం సరైనది కాదన్నారు. ఇటీవల కాలంలో స్వచ్ఛభారత్ పథకం కింద మహిళల మరుగుదొడ్లు, తల్లుల పిల్లలకు పాలిచ్చే గదులను నిర్మించడానికి ఇక్కడి స్థలాలను ఖాళీ చేయాలని చెప్పారన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శ వి కృష్ణుడు కార్యవర్గ సభ్యులు అల్లిపీర ఎల్లుట్ల నారాయణస్వామి, గాది లింగ చాందు శ్రీనివాసులు ఖాజా మహిళా సమైక్య నగర అధ్యక్షులు యశోద నాయకులు సుందరాజు ఆనంద్ మున్న రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు..



కమిషనర్ చాంబర్ ఎదుట ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు

## ఆసక్తిగా సాగిన మూడవ రోజు క్రికెట్ టోర్నమెంట్

అనంతపురం న్యూటౌన్, జనవరి 7 ప్రభాతవార్త
స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్కెయూ ఇంటర్ కాలేజిట్ క్రికెట్ టోర్నమెం ట్‌లో మూడవ రోజులో భాగంగా ఆర్డీటీ మైదానంలో ఉదయం జరిగిన కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాయదుర్గం, వివేకానంద డిగ్రీ కళాశాల ధర్మవరం మధ్య జరిగిన పోరులో కెటిఎస్ జట్టు అత్యుత్తమ ఆటతీరుతో వివేకానంద డిగ్రీ కళాశాల జట్టును ఓడించి నాలుగు వికెట్ల తేడాతో విజేతగా నిలిచింది.
అలాగే యస్వీ డిగ్రీ కళాశాల అనంత పురం–బ్లూ మూన్ డిగ్రీ కళాశాల కదిరి మధ్య జరిగిన పోరులో యస్వీ డిగ్రీ కళాశాల అనంత పురం జట్టు అత్యుత్తమ ఆటతీరుతో బ్లూ మూన్ డిగ్రీ కళాశాల కదిరి జట్టును ఓడించి ఎనిమిది వికెట్ల తేడాతో విజేతగా నిలిచింది. అలాగే స్వామి వివేకానంద డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గం, యస్‌యస్‌జి యస్ గుంతకల్ మధ్య జరిగిన పోరులో యస్‌యస్‌జియస్ గుంతకల్ జట్టు అత్యుత్తమ ఆటతీరుతో స్వామి వివేకానంద డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గం జట్టును ఓడించి 55 పరుగుల తేడాతో విజేతగా నిలిచింది. అలాగే సప్తగిరి డిగ్రీ కళాశాల హిందూపూర్, ఎస్కెయూ మధ్య జరిగిన పోరు లో ఎస్కెయూ జట్టు అత్యు త్తమ ఆటతీరుతో సప్తగిరి డిగ్రీ కళాశాల హిందూపూర్ జట్టును ఓడించి 9 వికెట్ల తేడాతో విజేతగా నిలిచింది. అలాగే మంగళకర డిగ్రీ కళాశాల జగరాజు పల్లి– వివేకానంద డిగ్రీ కళాశాల ధర్మవరం ఈ కార్యక్రమంలో ఎస్కెయూ రెక్టర్ వెంకట్ నాయుడు, సెక్రట రీ స్పోర్ట్స్ బోర్డు ఎస్కె యూ డా.బి.జెస్సీ, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ. వి.ప్రసా ద్, ఏవో.ఏ.శ్రీనాథ్, ఫిజికల్ డైరెక్టర్లు యం.శ్రీనివాసులు నాయక్, యం.రామ్మోహన్, బి.ఆనంద్, శ్రీరామ్, జయరాం, నరసింహాచారి, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలో పాల్గొన్న జట్టు

## జోరుగా జాతరలలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ - పలు గ్రామాలలో పర్యటన

అనంతపురం, జనవరి 7 ప్రభాతవార్త బ్యూరో
అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ బుధవారం వివిధ గ్రామాల్లో జరిగిన జాతరలు, గ్రామ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల్లోని అభిమానంతో కలిసి జాతరలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉరవకొండ మండలం రాకెట్లలో దేవర ఉత్సవం, కుందుర్తి మండలం బెస్తరపల్లి సవారమ్మ గ్రామ దేవత ఉత్సవంలో పాల్గొన్నారు. రాకెట్లలో ఎమ్మెల్యే సురేంద్రబాబుతో కలిసి ఎంపీ పాల్గొన్నారు. అలాగే వీ కొత్తకోట గ్రామంలో మారెమ్మ, దేవమ్మ జాతరలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు చేయించారు. గుంతకల్లు మండలం మలకలపెంట గ్రామంలో పెద్దమ్మ దేవర ఉత్సవంలో ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ పాల్గొని ఆ గ్రామస్తులతో ఆప్యాయంగా మెలిగారు. ఇదే సమయంలో వివిధ గ్రామాల్లో దేవరలలో పాల్గొని ఆయా గ్రామాల్లో సమస్యలు కూడా తెలుసుకున్నారు.





వివిధ శుభాకార్యాలలో పాల్గొన్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ దృశ్యాలు

## గ్రామ పంచాయితీల్లో స్వచ్ఛ సంక్రాంతి సందడి

ఆత్మకూరు, జనవరి 7 ప్రభాతవార్త
స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయితీలను చెత్త రహితంగా మార్చే దిశగా సమగ్ర చర్యలు చేపడుతున్నామని ఎంపిడిఓ లక్ష్మినర సింహ తెలిపారు. బుధవారం స్వచ్ఛ స ంక్రాంతి కార్యక్రమంలో భాగం గా మండల వ్యాప్తంగా జరుగు తున్న పారిశుధ్య కార్యక్రమా లును, బి,యాలేరు, ఆత్మకూరు, ఒడ్డుపల్లి గ్రామాలల్లో ఎంపిడిఓ పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.సంక్రాంతి పండుగ నాటికి అన్ని గ్రామా ల్లో పారిశుద్ధ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని పంచాయితీ అధికా రులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయితీలు చెత్త రహితంగా మార్చే దిశగా సమగ్ర చర్యలు చేపడుతున్నామన్నారు.ప్రజల భాగస్వామ్యం, సరైన వ్యర్థాల నిర్వహణ, నిరంతర పర్యవేక్షణతో గ్రామ స్థాయిలో పరిశుభ్రతను స్థిరంగా కొనసాగిం చడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని ప్రజలకు తెలియజే శారు.ప్రజలకు తడిచెత్త,పొడి చెత్తను ఇల్లు వద్దనే వేరువేరుగా ఇచ్చే విధంగా అవగాహన కల్పించామని తెలిపారు.వడ్డిపల్లి, బి,యాలేరు,ఆత్మకూరు పంచాయితీల్లో కొద్దిరోజులుగా పడిఉన్న చెత్తదిబ్బలను యంత్రాల సహాయం తో శుభ్రపరి చామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ సాధిక్‌వతి, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



చెత్తను యంత్రాల ద్వారా శుభ్రం చేయిస్తున్న ఎంపిడిఓ

## నీటికోసం కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించిన మాజీ మంత్రి శైలజనాథ్

బుక్కరాయసముద్రం జనవరి 7 ప్రభాతవార్త
టెంకాయకొట్టడం తప్ప చెరువులకు నీటిని వదలలేని టిడిపి నాయకులు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి సాకే శైలజనాథ్, బుదవా రం అనంతపురం జిల్లా కేంద్రం లోని సంబందిత హెచ్ఎల్‌సీ కెనాల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ క్యాసెక్కులు నీటి నియామకాలు కూడ తెలియని అధికార పార్టీనాయకులు అంటూ ఎద్దేవా చేశారు.అక్రమ ఇసుక మట్టి తవ్వకాలు అయిపోయే వరకు చెరువులకు నీటిని వదలరేమో అంటూ కూటమి నాయకులను ప్రశ్నించారు.ఈ నెల 16వ తేదీలోపు నీటిని వదలకపోతే మేమంటో చూపిస్తాం అని కూటమి ప్రభుత్వా న్ని హెచ్చరించారు. పుట్లూరు మండల రైతుల సహనానికి హద్దులున్నాయి ,రైతులు ప్రజల సహనాన్ని కూటమి నాయకులు పరీక్షించ ంకండి.ప్రజా సమస్యల పై మాట్లడితే రాజకీయం అంటున్న కూటమి నాయకులకు స్పష్టమైన సమాధా నం,రైతుల కోసం, ప్రజల సంక్షేమం కోసం చేసే పోరాటమే మీకు రాజకీయం అనిపిస్తే, అవును మేము అదే రాజకీయం చేస్తాం. ప్రజలకు మంచి జరగలేని పక్షంలో ప్రజా క్షేత్రంలో ప్రజల పక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాడు తుంది.అనే విషయాన్ని కూటమి నాయకు లకు తెలియజేస్తున్నాం. సుబ్బరా య సాగర్ నుంచి పుట్లూరు, గరుగుచిం తలపల్లి,కోమటికుంట్ల చెరువులకు తక్షణమే నీరు విడుదల చేయాలని అధికా రులకు వినతిపత్రం సమర్పిం చారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు నార్పల సత్యనారాయణరెడ్డి, గార్లదిన్నె నారాయణ రెడ్డి, బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, గోకుల్‌రెడ్డి, మండల కన్వీనర్లు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి,ఎల్లారెడ్డి, పూలప్రసాద్, ఖాదర్‌వలి, మహేశ్వం రెడ్డి, శివశంకర్, జడ్పీవైస్‌చైర్మన్ నాగరత్నమ్మ,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్, సర్పంచు పార్వతి, నాగేశ్వర్‌రెడ్డి,లలిత కళ్యాణి, హుసే న్‌పీరా, తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



హెచ్ఎల్‌సీ అధికారులతో మాట్లడు తున్న మాజీ మంత్రి సాకే శైలజనాథ్

## హోంమంత్రిని కలిసిన బెటాలియం యూనియన్ అధ్యక్షులు

బుక్కరాయసముద్రం, జనవరి 7 ప్రభాతవార్త
రాష్ట్ర హోంమంత్రిని కలిసిన ఎపిఎస్‌పి, ఎఆర్ కన్వర్‌జేషన్ గురించి ఎపి బెటాలియం యూనియన్ అధ్యక్షులు పెద్దయ్య బుదవారం కలిశారు.ఈ సందర్భంగా వారు హోం మంత్రికి వివరిస్తూ తెలంగాణలో 2013 బ్యాచ్ కూడ వెళ్ళారు,మన రాష్ట్రంలో 2004 బ్యాచ్ కూడ ఉన్నారు.20 సంవత్స రాలు పూర్తిచేసుకున్నా ఇంకా ఎఆర్ కన్వరుజేషన్ వచ్చేటట్లు లేదు మన దగ్గర చాలా మంది కానిసేబుల్స్ ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కసారి స్పెషల్ జీవో ఇస్తే అందరికి న్యాయం జరుగుతుంది.అనంతరం హోంమ ంత్రి వంగలపూడి అనిత మాట్లడుతూ మీకు త్వొరలోనే న్యాయం జరుగుతుం ది.ఈ నెల 17,18 తేదీ ల్లో నిర్ణయాలు తీసుకోవడం జరుగు తుందన్నారు. వారితో పాటు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవు ను కలసి సమస్యలను వివరించినట్లు తెలిపారు.



హోంమంత్రిని కలసిన యూనియన్ అధ్యక్షులు పెదయ్య

## పదవి వీరమణ పొందిన యాడికి ఎస్సై ను సన్మానించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం కలెక్టరేట్, జనవరి 7 ప్రభాతవార్త
సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు పదవి వీరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. జిల్లా స్పెషల్ బ్రాంచిలో పని చేస్తూ ఇటీవల యాడికిలో అటాచ్మెంట్ పై ఉన్న ఎం.వి.రమణ పదవి వీరమణ పొందారు.ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎస్పీ ఛేంబర్లో ఎస్సై దంపతులను శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేసిన జిల్లా ఎస్పీ . శేష జీవితం సంతోషంగా గడపాలని ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించిన జిల్లా ఎస్పీ .ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పవన్ కుమార్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



పదవీ విరమణ పొందిన ఎస్సైను సన్మానించిన ఎస్పీ

## ప్రతి ఒక్కరు ఇంటి గుత్తు చెల్లించాలి - ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, జనవరి 7 ప్రభాతవార్త
మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీలలో ప్రజలందరూ తమ సొంత ఇంటి గుత్త (పన్ను) చెల్లించాలని ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. బుధ వారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండల పరిధిలో ఎవరైనా తన కార్యాలయానికి రావాలంటే మీ యొక్క సొంత ఇంటి పన్ను (గుత్త) 20 25-26 సంవత్సరం వరకు చెల్లించి ఆ రశీదు జెరాక్స్ చూపిం చిన వారు మాత్రమే మా కార్యాలయంలోకి రావాలని ఆయన తెలిపారు. ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను గౌరవించి మాకు సహకరించాలని కోరారు.




వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I hitherto known as BANOTH RANGA NAIK S/o BANOTH LALU NAIK R/o 34-193-1, Bagya Nagar, 2nd Cross, KLD Road, Anantapur, Ananthapuramu, Andhra Pradesh-515001 have changed my name and shall hereafter be known as BANREDDY RANGA.
(Ro.No.37687)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

